పెన్ పవర్
మార్కాపురం - ప్రకాశం

# 10 గంటల నుంచి మీకోసం



**కలెక్టరేట్ పెన్ పవర్, ఒంగోలు జూన్ 13**

ప్రజా సమస్యల పరిష్కార వేదిక ( మీకోసం ) కార్యక్రమాన్ని ఇకనుంచి గతంలో మాదిరిగానే ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు తెలిపారు. వేసవి కాలంలో వడగాల్పుల దృష్ట్యా ఇప్పటివరకు ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు ఈ కార్యక్రమాన్ని జిల్లా యంత్రాంగం నిర్వహించింది. ఎండలు తగ్గుముఖం పట్టిన నేపథ్యంలో ఈనెల 15వ తేదీ నుంచి గతంలో మాదిరిగానే ఉదయం 10 గంటల నుంచి ఒంటిగంట వరకు నిర్వహిస్తామని ఆయన ప్రకటించారు. దూర ప్రాంతం నుంచి ఒంగోలు కలెక్టరేట్ కు వచ్చే ప్రజలు ఈ మార్పును గమనించి, సమస్య పరిష్కారం కోసం మీకోసం కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.

# ఎమ్మెల్యే ప్రజా దర్బార్

## అర్జీలు సవీకరించిన ఎమ్మెల్యే ముత్తుముల



**గిద్దలూరు పెన్ పవర్ జూన్ 13**

గిద్దలూరు పట్టణం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం గిద్దలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి" " ప్రజా సమస్యల పరిష్కార వేదిక " కార్యక్రమాన్ని నిర్వహింనిర్మావహించారు చేశారు, కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గ, పట్టణ ప్రజలు తమ సమస్యలను అర్జీల రూపంలో ఎమ్మెల్యే కు తెలిపారు ముఖ్యంగా పట్టణంలోని పూల బజార్ నందు నీటి సమస్య , సరఫరా లో కలుషితం వంటి సమస్యల గురించి తెలుపగా సమస్యను మున్సిపల్ అధికారులతో మాట్లాడి వెంటనే ఎమ్మెల్యే పరిష్కరించారు" మిగిలిన సమస్యలను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే ఆదేషించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దూర ప్రాంతాల వారిని ఉద్దేశించి వారి వద్దకే అధికారులు వచ్చి సమస్యలు తెలుసుకొని పరిష్కరించేలా కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి పేద ప్రజలకు అన్ని విధాలుగా సహకారం అందించేందుకు కట్టుబడి ఉన్నారని "ప్రజల వద్దకే పాలన" అనే ఉద్దేశంతో నియోజకవర్గ స్థాయిలో ప్రజా దర్బార్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. అభివృద్ధి , ప్రజా సంక్షేమంలో కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, పట్టణ నాయకులు, పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొనీ అర్జీలు అందించారు.

## తల్లి బిడ్డను కాపాడిన 108 సిబ్బంది



**పెన్ పవర్, సంతమాగులూరు, జూన్ 13**

సంతమాగులూరు గ్రామానికి చెందిన ఎస్తేరు రాణికి శనివారం సాయంత్రం పురిటి నొప్పులు ప్రారంభమయ్యాయి. నొప్పులు అధికం కావడంతో 108కి సమాచారం అందించారు. సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని నరసరావుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా పురిటి నొప్పులు ఎక్కువ కావడంతో ఈఎంటి అశోక్ మార్గం మధ్యలో వాహనం ఆపి సుఖ ప్రసవం చేశారు. ఎస్తేరురాణి ఆడ బిడ్డకు జన్మనిచ్చింది. తల్లీబిడ్డ క్షేమంగా ఉండటంతో కుటుంబ సభ్యులు సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజల్లోకి కూటమి ప్రభుత్వం రెండేళ్ల అభివృద్ధి.. సంక్షేమ పథకాలు

## - 18న జల ధార - జలహారతి ఫలితాలు తెలిపేలా ప్రత్యేక కార్యక్రమం


## - జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, ఒంగోలు జూన్ 13**

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లడంలో భాగంగా ఈనెల 18వ తేదీన ' జల ధార - జలహారతి ' ఫలితాలను తెలిపేలా ఒంగోలులో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించేందుకు అధికార యంత్రాంగం కసరత్తు చేస్తోంది. ఇందుకు తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులతో కలెక్టర్ పి.రాజాబాబు శనివారం తన క్యాంపు కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు అన్ని జిల్లాలకు ప్రత్యేక కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది. ఈ క్రమంలో ' జలధార - జలహారతి ' అంశాన్ని ప్రకాశం జిల్లాకు కేటాయించింది. ఈ నేపథ్యంలో 18వ తేదీన జిల్లా కేంద్రమైన ఒంగోలులో 5వేల మంది ప్రజల భాగస్వామ్యంతో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు యంత్రాంగం సన్నద్ధమైంది. ' జలధార - జల హారతి ' ప్రారంభం నాటికి చెరువు కట్టలు, ఫీడర్ కెనాల్స్, చెరువుల్లో పూడిక తీత, తదితర అంశాలలో అప్పటి పరిస్థితి, ప్రజా ప్రతినిధులు, రైతుల భాగస్వామ్యంతో పనులు చేపట్టిన తీరు, ప్రస్తుత స్థితిగతులు, భవిష్యత్తు ప్రయోజనాలను తెలిపేలా ఫోటో ఎగ్జిబిషన్లు, వీడియో ప్రదర్శనల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నది.

**నీటి భద్రతే లక్ష్యంగా...:** దీనికి ముందుగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, సంబంధిత శాఖ ఉన్నతాధికారులు అమరావతి నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ కలెక్టర్ రాజాబాబుతో పాటు సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. రైతులకు, ప్రజలకు నీటి భద్రతే లక్ష్యంగా జలధార - జలహారతి కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. దీని ద్వారా ఉత్తమ ఫలితాలు రాబట్టాలని ముఖ్యమంత్రి చెప్పారు. ఈ సమావేశంలో డ్వామా పి.డి. జోసఫ్ కుమార్, ఇరిగేషన్ ఎస్.ఈ. వరలక్ష్మి, ఈ.ఈ.శివరామ్ పాల్గొన్నారు.



# హత్యకేసు ముద్దాయిని చాకచక్యంగా పట్టుకున్న గుడ్లూరు సర్కిల్ పోలీసులు

## గుడ్లూరు సీఐ ఆధ్వర్యంలో ఎస్సైలతో మూడు బృందాలు ఏర్పాటు

## రెండు రోజుల్లో ముద్దాయి పట్టివేత -పోలీసులకు ఉన్నతాధికారుల అభినందనలు



**గుడ్లూరు, పెన్ పవర్, జూన్ 13:**

లింగసముద్రం మండలం, పెంట్రాల గ్రామంలో ఒక స్త్రీ హత్య సంఘటనకు సంబంధించి గుడ్లూరు సర్కిల్ సీఐ నరేష్ కుమార్ ఆధ్వర్యంలో సర్కిల్ పరిధిలో ఉన్న ముగ్గురు ఎస్.ఐ లు చాకచక్యంగా రెండు రోజులలో పట్టుకొని కోర్టు ముందు హాజరుపరిచడం జరిగినది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం 11వ తేదీ తెల్లవారు జామున సుమారు ఒంటి గంట సమయంలో లింగసముద్రం మండలం, పెంట్రాల గ్రామంలో ఒక స్త్రీ హత్య సంఘటన జరిగింది. ఈ ఘటనపై రాపూరి పోలమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు, ఆమె మూడవ కుమార్తె జయంపు గోవిందమ్మకు గతంలో కావలికి చెందిన జయంపు రమణయ్యతో వివాహం కాగా, అనంతరం పాలకీర్తి వెంకటేశ్వర్లు అనే వ్యక్తితో గత నాలుగు సంవత్సరాలుగా సహజీవనం చేస్తోందని తెలిపారు. అయితే నిందితుడు ఆమె శీలాన్ని అనుమానిస్తూ తరచూ మానసికంగా మరియు శారీరకంగా వేధించేవాడని, ఈ కారణంగా గోవిందమ్మ సుమారు వారం రోజుల క్రితం పెంట్రాళ్ళలోని తన తల్లిదండ్రుల వద్దకు వచ్చి ఉండిపోగా, 10వ తేదీ ఉదయం నిందితుడు పాలకీర్తి వెంకటేశ్వర్లు ఆమెను తనతో రావాలని కోరగా, ఆమె నిరాకరించడంతో ఇద్దరి మధ్య వాగ్వాదం జరుగగా, అదే రోజు రాత్రి తిరిగి వచ్చి మరోసారి గొడవపడ్డాడని తెలిపారు. 11వ తేదీ తెల్లవారుజామున సుమారు ఒంటి గంట సమయంలో పేశీట్రాల గ్రామములో గోవిందమ్మ ఒక ఇంటి వెనుక భాగంలో నెల మీద నిద్రిస్తుండగా, ఆ ప్రాంతం నుండి కేకలు వినిపించడంతో ఫిర్యాదుదారు మరియు ఆమె భర్త తాము నిద్రిస్తున్న వరండా బయటకు వచ్చి గోవిందమ్మని చూడగా, నిందితుడు కత్తితో గోవిందమ్మపై దాడి చేయడం గమనించారు. వారు కేకలు వేయడంతో వారిని చూసిన వెంటనే నిందితుడు అక్కడి నుండి పారిపోయాడు. స్థానికుల సహాయంతో అత్యవసర సేవలకు 108 మరియు 112 సమాచారం ఇవ్వగా, వైద్య సిబ్బంది గోవిందమ్మ అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతుని బంధువు ఇచ్చిన ఫిర్యాదు మేరకు లింగసముద్రం పోలీస్ స్టేషన్‌లో భారతీయ న్యాయ సంహిత కింద కేసు నమోదు చేయబడినదని పోలీసులు తెలిపారు. సంఘటన స్థలాన్ని గుడ్లూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ డీ.నరేష్ కుమార్ పరిశీలించి దర్యాప్తు చేపట్టారు. ఈ కేసును ఛాలెంజ్ గా తీసుకుని దర్యాప్తుని ప్రారంభించిన గుడ్లూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ అయిన డీ.నరేష్ కుమార్, సర్కిల్ పరిధిలోని లింగసముద్రం ఎస్.ఐ జి.రాంబాబు, గుడ్లూరు ఎస్.ఐ వి.వెంకటరావు, మరియు వలేటివారిపాలెం ఎస్.ఐ బి.ప్రేమ్ కుమార్ లతో 3 బృందాలను ఏర్పాటు చేసి ముద్దాయి గురించి ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టగా, ముద్దాయి స్వగ్రామము అయిన సాయిపేట గ్రామము శివారు ప్రాంతంలో ముద్దాయి ఆచూకీ కనుగొని 12వ తేదీ సాయంత్రము నాలుగు గంటల సమయంలో అదుపులోనికి తీసికొని, తదుపరి జ్యుడీషియల్ కస్టడీ నిమిత్తము కందుకూరు మెజిస్ట్రేట్ కోర్టు వారి ముందు హాజరు పరిచారు. కేసు నమోదు చేసిన రెండు రోజులలో ముద్దాయిని అత్యంత చాకచక్యముగా అరెస్ట్ చేసిన దర్యాప్తు అధికారి డీ.నరేష్ కుమార్ ను, అందుకు సహకరించిన సర్కిల్ లో ఉన్న ముగ్గురు ఎస్.ఐ లను మరియు వారి సిబ్బందిని ఉన్నతాధికారులు అభినదించారు.

# కమణీయం నెమలిగుండ్ల రంగడి కళ్యాణం

## కల్యాణానికి పోటెత్తిన భక్తులు

## గోవింద నామస్మరణల తో మార్మోగిన్ నెమలిగుండం





**గిద్దలూరు పెన్ పవర్ జూన్ 13**

గిద్దలూరు నియోజక వర్గం నలమల్ల గిరుల కీకారణ్యం లో వెలసిన ఈప్రాంత వాసుల ఇలావేల్పు , పిలిస్తే పలికే దేవుడు నెమలిగుండ్ల రంగనాయక స్వామి కల్యాణం ఆలయ అర్చకులు కమణీయంగా కన్నులపడువుగా నిర్వహించారు. ఒక్క శనివారం మాత్రమే తలుపులు తెరుచుకుని ఈ ఆలయంలో ప్రతీ రెండవశనివారం నెమలిగుండ్ల రంగడి కల్యాణం కనులవిదుగా నిర్వహించటం ఇక్కడ ఆనవాయితీ. ఇరువురు దేవేరులతో కళ్యాణం నిర్వహిస్తారు. రంగడి కళ్యాణం తిలకించేందుకు భక్తులు పోటెత్తారు. సర్వాంగసుందరంగా అలంకరించిన రంగాన్ని ఉత్సవమూర్తులను కళ్యాణ మండపానికి వేంచేపింప చేసి కనులవిందుగా నిర్వహించారు. కళ్యాణం తంతును అర్చకులు ఆగమ శాస్త్రం సాంప్రదాయం ప్రకారం నిర్వహించారు. వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య యజ్ఞోపవిత్ర ధారణ , జీలకర్ర బెల్లం , మాంగళ్య ధారణ, బంతిఆట , తదితర కార్యక్రమాలను నిర్వహించారు. రెండవశనివారం కావటంతో భక్తులు ఆలయానికి పోటెత్తారు. ఈసందర్బంగా రంగస్వామి సేవను ఘనంగా నిర్వహించారు రంగడి సేవ భక్తుల ను గగుర్పాటు గోలిపింది..భక్తుల గోవిందా నామస్మరణతో నలమల్ల గిరుల మార్మోగాయి. భక్తుల దర్శనార్థం ఆలయకమిటీ , ఈఓ నాగాయలు అన్ని సౌకర్యాలు కల్పించారు. పలు సత్రాలలో అన్నప్రసాధ వితరణ చేశారు.

# భక్తిశ్రద్ధల మధ్య వైభవంగా లక్ష్మీ నరసింహ స్వామి పల్లకి సేవ

**సి ఎస్ పురం, పెన్ పవర్ జూన్ 13**

కేటీఆర్ టెక్నో స్కూల్ ప్రాంగణంలో వెలసియున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో శనివారం స్వామివారి పల్లకి సేవా కార్యక్రమం భక్తిశ్రద్ధల నడుమ వైభవంగా నిర్వహించారు. దేవస్థానం కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు చోడా వీరభద్రస్వామి వేద మంత్రోచ్చారణలతో ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. అనంతరం భక్తులను గోత్రనామాలతో ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు. స్వామివారి పల్లకిని ఆలయ ప్రాంగణంలో ఊరేగించగా భక్తులు భక్తి పారవశ్యంలో పాల్గొని గోవింద నామస్మరణతో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పారు. ఈ కార్యక్రమంలో భాగంగా రాజమండ్రి వాస్తవ్యులు అచ్యుత భారతి కుమారుడు సత్యనారాయణ, కుమార్తె యశస్విలు భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సేవాభావాన్ని





భక్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కమిటీ అధ్యక్షులు కుందురు తిరుపతిరెడ్డి, కార్యదర్శి కొప్పరపు సత్యాలు, కోశాధికారి ఉప్పాల నరసింహారావు, ఉపాధ్యక్షులు సింగరాజు మాలకొండేశ్వరరావు, జాయింట్ సెక్రెటరీ ఉప్పాల సుబ్బారావు, కమిటీ సభ్యులు పులి శ్రీనివాసరెడ్డి, కుందూరు వెంకటేశ్వర రెడ్డి, తాళ్లూరి మహేష్, సురేష్, గంగిరెడ్డి మాలకొండా రెడ్డి, కంబాలదీన్నే శ్రీనివాసులు, పైడిమర్రి ప్రసాదు, శ్రీనివాసులు మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# 15న శ్రీ శ్రీ.. నాగభైరవ కోటేశ్వరరావుల వర్ధంతి సభ





**కల్చరల్ రిపోర్టర్, పెన్ పవర్ ఒంగోలు జూన్ 13**

మహాప్రస్థానం కావ్యం ద్వారా అత్యంత ప్రజాదరణ పొందిన శ్రీశ్రీ అని పిలవబడే శ్రీరంగం శ్రీనివాసరావు,ప్రముఖ జాతీయ కవి, సాహితీవేత్త, సినిమా మాటల రచయిత,సంప్రదాయ ఛందో కవితా రచయిత డా నాగభైరవ కోటేశ్వరరావు ల వర్ధంతి సభను ఈనెల 15న ఒంగోలులోని హౌసింగ్ బోర్డు కాలనీలోని నరసం కార్యాలయం నందు సోమవారం సాయంత్రం 5గంటలకు నరసం (నవ్యాంధ్ర రాష్ట్ర రచయిత్రుల సంఘం) మరియు కళామిత్రమండలి (తెలుగు లోగిలి) జాతీయ సంస్థల సంయుక్త నిర్వహణలో జరుగుతుందని ఘనంగా నిర్వహిస్తున్నట్లు నరసం రాష్ట్ర గౌరవాధ్యక్షురాలు తేళ్ళ అరుణ, కళామిత్రమండలి సంస్థ జాతీయ అధ్యక్షులు డా. నూనె అంకమ్మ రావులు ఒక ప్రకటనలో తెలియజేశారు. ప్రముఖ తెలుగు కవి, హేతువాది, నాస్తికుడు,విప్లవ కవిగా, సాంప్రదాయ,ఛందో బద్ధ కవిత్వాన్ని ధిక్కరించిన వాడు, మహాప్రస్థానం కావ్యం ద్వారా అత్యంత ప్రజాదరణ పొందిన శ్రీరంగం శ్రీనివాసరావు (శ్రీశ్రీ) 43వ వర్ధంతి, మరొక ప్రముఖ జాతీయ కవి, సాహితీవేత్త, సినిమా మాటల రచయిత, సంప్రదాయ ఛందో కవితా రచన లలోనూ,ఇతర విధానాలలోనూ అందె వేసిన చేయిగా సమాజం శ్రేయస్సును కోరుతూ , అణగారిన వర్గాల పట్ల కరుణ చూపించిన డాక్టర్ నాగభైరవ కోటేశ్వరరావు 18 వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖులు అతిథులుగా హాజరవుతారని, కావున ఈ కార్యక్రమంలో కవులు రచయితలు కళాకారులు, అభిమానులందరూ పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు.

## అధికారులు రోడ్డు మరమ్మత్తు పనులు చేయించండి



**అమలాపురం, పెన్ పవర్, జూన్ 13**

బూపయ్య అగ్రహారం వినాయక టెంపుల్ గుడి నుండి కురసాల వీధి వరకు రోడ్ లో పెద్ద పెద్ద గోతులు అయ్యి ప్రయాణం చేసే వారికి చాలా ఇబ్బంది గా ఉంటుంది . గతం లో ఈరోడ్ గోతులు పూడ్చారు.మళ్ళీ పెద్ద పెద్ద గోతులు అయ్యి ఇబ్బందులు పడుతున్నామని, ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ రోడ్ ద్వారా అల్లవరం మండలం తాటికోన ,అనేక గ్రామాల ప్రజలు ఈ మార్గం ద్వారా ప్రయాణం చేస్తారు. ట్రాఫిక్ కూడా ఎక్కువగా ఉంటుంది. ఈరోడ్, బాగలేని చోట రోడ్ వెయ్యటం గానీ, మరమ్మత్తు పనులు చేయించాలని ప్రజలు కోరుతున్నారు.

## మాస శివరాత్రి శని త్రయోదశి కావడంతో భక్తుల విశేష పూజలు





**అమలాపురం, పెన్ పవర్, జూన్ 13**

రూరల్ మండలం పాత బండారులంక శ్రీ భువనేశ్వరి సమేత త్రయంభ కేశ్వర స్వామి ఆలయంలో ఈరోజు శనివారము,మాస శివరాత్రి శని త్రయోదశి కృతిక నక్షత్రం ఒకే సారి రావడం అరుదు,చాలా పవిత్ర మైన రోజు గా భావించి భక్తులు విశేష పూజలు నిర్వహించి భక్తజనం అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఉదయం 4 గశీ.ల నుండి అభిషేకములు,పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు ప్రసాద వితరణ జరిగినది. ఈకార్యక్రమంలో శ్రీ శైలం మాజీ ట్రస్టీ చింతా శంకర మూర్తి, గుమ్మడి ప్రసాద్,చింతా మురళి,లింగమూర్తి ,గొల్ల మల్లేశ్రావు ఇంకా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో బోయళ్ళ నారాయణరెడ్డి



**సి ఎస్ పురం, పెన్ పవర్ జూన్ 13**

ప్రకాశం జిల్లాలో ప్రసిద్ధి చెందిన ప్రజల ఆరాధ్యదైవం మాలకొండ లక్ష్మీనరసింహస్వామి పుణ్యక్షేత్రాన్ని మాజీ సింగిల్ విండో చైర్మన్ బోయళ్ళ నారాయణరెడ్డి శనివారం సందర్శించి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చారణల మధ్య గోత్రనామాలతో ఆశీర్వదించి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాలకొండ క్షేత్రం ఆధ్యాత్మిక వైభవానికి, ప్రకృతి సౌందర్యానికి నిలయంగా నిలిచిందన్నారు. అటవీ ప్రాంతంలో కొండల పై వెలసిన లక్ష్మీనరసింహస్వామి ఆలయం భక్తులకు ఆధ్యాత్మిక ప్రశాంతతను కలిగిస్తుందని పేర్కొన్నారు. ప్రతి శనివారం వేలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకోవడానికి వివిధ ప్రాంతాల నుంచి తరలివస్తారని తెలిపారు. దేవస్థానం విశిష్టత, ఆధ్యాత్మిక మహిమ, ప్రకృతి అందాలు భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయని అన్నారు స్వామివారి కృపతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. దర్శించుకున్న వారిలో అయ్యప్ప స్వామి దేవస్థానం చైర్మన్ గుత్తి వెంకట రాజా, చీప్ శ్రీను తదితరులు ఉన్నారు

## ఎస్ఐఆర్‌పై అపోహలు, పుకార్లను నమ్మవద్దు

### -ప్రజలు బీఎల్ఓలకు సహకరించాలి - షేక్ మున్న

**కందుకూరు, పెన్ పవర్ జూన్ 13:**




ఎన్నికల సంఘం చేపడుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియపై కొందరు ఉద్దేశపూర్వకంగా అపోహలు, పుకార్లు సృష్టిస్తున్నారని కందుకూరు నియోజకవర్గ ఐటీడీపీ అధ్యక్షులు షేక్ మున్న పేర్కొన్నారు. ప్రజలు వాస్తవాలను తెలుసుకుని ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న కార్యక్రమానికి సహకరించాలని ఆయన కోరారు. ఆయన విడుదల చేసిన ప్రకటనలో మాట్లాడుతూ, ఎస్ఐఆర్ అనేది ఎన్నికల సంఘం నిర్వహించే ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమమని, ఓటరు జాబితాలోని తప్పులను సరిచేయడం, డూప్లికేట్ నమోదులను తొలగించడం, మరణించిన లేదా ఇతర ప్రాంతాలకు శాశ్వతంగా వలస వెళ్లిన వారి పేర్లను నవీకరించడం, అర్హులైన కొత్త ఓటర్లను జాబితాలో చేర్చడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. ప్రస్తుతం బూత్ లెవెల్ అధికారులు (బీఎల్ఓలు) ఇంటింటికీ నిర్వహిస్తున్న సర్వే కూడా ఈ ప్రక్రియలో భాగమేనని చెప్పారు. కుటుంబ సభ్యుల వివరాలు, ఓటరు నమోదు సమాచారం, గత ఓటరు జాబితాలకు సంబంధించిన అంశాలను పరిశీలిస్తూ సమాచారం సేకరిస్తున్నారని వివరించారు. 2002 ఓటరు జాబితాలో పేరు ఉన్న వారికి ధృవీకరణ ప్రక్రియ మరింత సులభంగా ఉంటుందని, అయితే పేరు లేకపోయినా ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ప్రస్తుతం చెల్లుబాటులో ఉన్న ఇతర పత్రాలు, ఆధారాల ఆధారంగా కూడా ఓటరు వివరాలను పరిశీలిస్తారని తెలిపారు. కేవలం 2002 జాబితాలో పేరు లేదనే కారణంతో ఎవరి ఓటు హక్కు రద్దు కాదని పేర్కొన్నారు.

మతం, కులం లేదా వర్గాల ఆధారంగా ఓటర్ల పేర్లను తొలగిస్తున్నారనే ప్రచారాలకు ఎలాంటి అధికారిక ఆధారాలు లేవని షేక్ మున్న తెలిపారు. ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం అర్హతలు, పత్రాలు, నమోదైన వివరాల ఆధారంగానే పరిశీలన జరుగుతుందని చెప్పారు.భారతదేశంలో ఎస్ఐఆర్ ప్రక్రియ కొత్తది కాదని, 1952 నుంచి 2004 వరకు వివిధ ప్రభుత్వాల హయాంలో పలు మార్లు ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాలు నిర్వహించారని గుర్తు చేశారు. గతంలో ఈ ప్రక్రియపై ఎలాంటి అభ్యంతరాలు వ్యక్తం కాలేదని, ప్రస్తుతం కూడా దీనిని రాజకీయ కోణంలో కాకుండా ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగంగా చూడాలని సూచించారు. 2004 తర్వాత రెండు దశాబ్దాల కాలంలో జనాభా పెరుగుదల, నివాస మార్పులు, కొత్త ఓటర్ల నమోదు వంటి అనేక మార్పులు చోటుచేసుకున్నాయని, అందుకే ఓటరు జాబితాను ప్రక్షాళన చేయడం అవసరమైందని పేర్కొన్నారు.ప్రజలు అపోహలు, పుకార్లను నమ్మకుండా బీఎల్ఓలకు సరైన సమాచారం అందించి సహకరించాలని, అర్హులైన ప్రతి ఓటరికి ఓటు హక్కు రక్షణ కల్పించడమే ఈ ప్రక్రియ ప్రధాన లక్ష్యమని షేక్ మున్న తెలిపారు.

## నాగర్‌కర్నూల్‌లో డాగ్ స్క్వాడ్‌తో పోలీసుల ప్రత్యేక తనిఖీలు





**నాగర్ కర్నూల్ , పెన్ పవర్, జూన్ 13**

మాదకద్రవ్యాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్య జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు నాగర్‌కర్నూల్ జిల్లా పోలీసులు డాగ్ స్క్వాడ్ సహాయంతో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాతో పాటు పలు ప్రాంతాల్లో నార్కోటిక్ మాదకద్రవ్యాల గుర్తింపు పరీక్షలు చేపట్టారు. అనుమానాస్పద వస్తువులు,మాదకద్రవ్యాల గుర్తింపుపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణే ప్రధాన లక్ష్యమని పోలీసు అధికారులు స్పష్టం చేశారు. తనిఖీల్లో పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. మాదకద్రవ్యాల నియంత్రణకు జిల్లా పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ప్రజలు ఎవరైనా అనుమానాస్పద కార్యకలాపాలను గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

## డి.జే.ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో టాలెంట్ టెస్ట్

**కల్చరల్ రిపోర్టర్, పెన్ పవర్ ఒంగోలు జూన్ 13**

జూన్ 21న డి.జే.ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 6వ తరగతి నుంచి 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు స్కాలర్షిప్ టెస్ట్ నిర్వహిస్తున్నట్లు ఒంగోలు శాసనసభ్యులు వారి కార్యాలయం సిబ్బంది ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ టాలెంట్ టెస్ట్ కి ప్రతి ఒక్క విద్యార్థి హాజరై టెస్ట్ రాసి ఈ సువర్ణ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. టాలెంట్ టెస్ట్ కి అటెండ్ అయ్యే విద్యార్థులు ఒంగోలులోని పాత బైపాస్ రోడ్డు లో గల శ్రీ హర్షిణి డిగ్రీ అండ్ పిజి కళాశాలలో మధ్యాహ్నం గం'02-00లకు రిపోర్ట్ చేసుకోవాలని, గం'03-00 నుండి 05-00ల వరకు పరీక్ష నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇతర వివరాలకు ఈ ఫోన్ నెంబర్స్ 80085 26188, 9703390068, 7075752904 కు కాల్ చేసి రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు అని తెలిపారు. లేదా పోస్టర్ లో ఉన్న ప్రచార కరపత్రం లో ఉన్న క్యూ ఆర్ కోడ్ ద్వారా కూడా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు అని తెలిపారు. ఈ టాలెంట్ టెస్టులో మెరిట్ లో పాస్ అయిన వారికి 6 నుంచి 10 వ తరగతి వరకు ఉచిత ఎడ్యుకేషన్ ట్రస్ట్ ద్వారా అందించబడుతుందని తెలిపారు.

## విశ్రాంత ఉద్యోగులు ప్రశాంత జీవనాన్ని కొనసాగించాలి

### రాష్ట్ర బిజెపి మహిళా నేత విజయలక్ష్మి







**పొదిలి, పెన్ పవర్, జూన్ 13**

విశ్రాంత ఉద్యోగులు ప్రశాంత జీవనాన్ని కొనసాగించాలని రాష్ట్ర బిజెపి మహిళా మోర్చా కార్యదర్శి బెల్లంకొండ విజయలక్ష్మి చెప్పారు. శనివారం నాడు స్థానిక పెన్షనర్ల భవన్ లో జరిగిన విశ్రాంత ఉద్యోగుల సమావేశానికి ఆమె ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వ వివిధ శాఖల్లో ఉద్యోగులుగా సేవలందించి, పదవీ విరమణ చేసిన ఉద్యోగులు ప్రశాంతమైన జీవనాన్ని కొనసాగించాలని, తమ కుటుంబ సభ్యులతో ఆహ్లాదకరమైన వాతావరణంలో మెలగాలని ఆమె సూచించారు. ప్రభుత్వ ఉద్యోగులుగా ప్రజలకు సేవలు అందించి, ఎంతో అనుభవాన్ని గడించిన విశ్రాంత ఉద్యోగులు తమ అమూల్యమైన కాలాన్ని సమాజ శ్రేయస్సుకోసం వినియోగించడం ఎంతో శ్రేయస్కరమని ఆమె అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు ఏ బాదుల్లా, ఆనికాళ్ళ వీరారెడ్డి, కే ఎల్లమందరెడ్డి, దాసరి గురుస్వామి, ఎం ఫకీర్ అహ్మద్, పురుషోత్తమ రెడ్డి, కే శ్రీనివాసరెడ్డి, రాఘవ రెడ్డి, చంద్రావతి, దానమ్మ తదితరులు పాల్గొన్నారు.



## ఆర్టీసీ ఉద్యోగి షరీఫ్ ను సత్కరించిన ఆకిబ్ అహ్మద్

**పొదిలి, పెన్ పవర్, జూన్ 13**

పొదిలి ఆర్టీసీ డిపోలో ఎడిసి గా పనిచేస్తున్న ముళ్ళ షరీఫ్ ను అల్ మోమీన్ కరస్పాండెంట్ ఆకిబ్ అహమ్మద్ సత్కరించారు. షరీఫ్ ఈనెల 30వ తేదీన తన ఉద్యోగ విరమణ చేయనున్నారు. ఈ సందర్భాన్ని పునస్కరించుకొని శనివారం నాడు ముందస్తుగా ఆఖిబ్ అహ్మద్ ఆర్టిసి ఎడిసి షరీఫ్ ను కలసి శాలువా కప్పి సత్కరించారు. ఆర్టీసీ సంస్థలో ఉద్యోగిగా సేవలు అందించిన షరీఫ్ ఉద్యోగ విరమణ అనంతరం తన జీవితాన్ని ప్రశాంతమైన వాతావరణంలో కొనసాగించాలని ఆకిబ్ అహ్మద్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఆఖిబ్ అహ్మద్ తో పాటు ప్రభుత్వ ఖాజీ ముల్లా చాంద్ భాష, ఐకాన్ స్టార్ వరికుంట్ల నిరంజన్, స్పేర్ పార్ట్స్ భాష తదితరులు పాల్గొన్నారు.

